# ఏపీపీఎస్సీ గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ మోడల్ పేపర్

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **మొత్తం ప్రశ్నలు: 150** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** 2016, సెప్టెంబరు 24న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దోమలపై దండయాత్ర కార్యక్రమాన్ని ఎక్కడ ప్రారంభించారు?

ఎ) ఏలూరు బి) నర్సరావుపేట సి) కర్నూలు డి) మచిలీపట్నం

**2.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) 2016, ఆగస్టు 6 నుంచి 22 వరకు 30వ ఒలింపిక్స్‌ను రియో డి జెనీరోలో నిర్వహించారు.

2) రియో ఒలింపిక్స్ పతకాల పట్టికలో బ్రిటన్ తొలి స్థానంలో నిలిచింది.

3) రియో ఒలింపిక్స్‌లో భారత్ ఒక రజతం, ఒక కాంస్యంతో 67వ స్థానంలో నిలిచింది.

ఎ) 1 మాత్రమే సరైంది బి) 2, 3 మాత్రమే సరైనవి

సి) 3 మాత్రమే సరైంది డి) 1, 3 మాత్రమే సరైనవి

**3.** నీతి ఆయోగ్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?

ఎ) 2015, జనవరి 1 బి) 2015, ఏప్రిల్ 1 సి) 2016, జనవరి 1 డి) 2016, ఏప్రిల్ 1

**4.** యునైటెడ్ నేషన్స్ యూనివర్సిటీ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎన్విరాన్‌మెంట్ అండ్ హ్యూమన్ సెక్యూరిటీ ఇటీవల విడుదల చేసిన ప్రపంచ విపత్తు సూచీలో భారత్ ఎన్నో స్థానంలో నిలిచింది?

ఎ) 67 బి) 77 సి) 87 డి) 97

**5.** గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి సందర్భంగా ఏ రోజును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు భాషా దినోత్సవంగా ఏటా నిర్వహిస్తోంది?

ఎ) ఆగస్టు 23 బి) ఆగస్టు 25 సి) ఆగస్టు 27 డి) ఆగస్టు 29

**6.** తల్లి పాల ఆవశ్యకతను తెలిపేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన 'మా' (MAA – మదర్స్ అబ్సల్యూట్ అఫెక్షన్) కార్యక్రమానికి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్న బాలీవుడ్ నటి ఎవరు?

ఎ) ఐశ్వర్యరాయ్ బి) మాధురీ దీక్షిత్ సి) శ్రీదేవి డి) సుస్మితాసేన్

**7.** 2016లో తెలుగు రాష్ట్రాల్లో కృష్ణా పుష్కరాలు ఎప్పుడు నిర్వహించారు?

ఎ) జూన్ 12 – 23 బి) జులై 12 – 23

సి) ఆగస్టు 12 – 23 డి) సెప్టెంబరు 12 – 23

**8.** వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ)కి సంబంధించిన 122వ రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రం?

ఎ) ఝార్ఖండ్ బి) ఛత్తీస్‌గఢ్ సి) గుజరాత్ డి) అసోం

**9.** వివిధ కార్యక్రమాలు, పథకాల అమలుపై చర్చించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వివిధ రాష్ట్రాల అధికారులతో నేరుగా అనుసంధానమయ్యే నెలవారీ కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం ఏది?

ఎ) మన్ కీ బాత్ బి) ప్రగతి సి) సందేశ్ డి) సమీక్ష్

**10.** విశ్వంలో మొక్కల పెంపకంపై పరిశోధనలో భాగంగా 2016 అక్టోబరులో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో నాసా ఏ వర్గానికి చెందిన ఆహార మొక్కను నాటింది?

ఎ) క్యారెట్ బి) క్యాలీఫ్లవర్ సి) క్యాబేజీ డి) బఠానీ



R-16,17-2-17

www.eenadupratibha.net
www.eenadupratibha.net

**11.** ప్రపంచ వ్యాప్తంగా టెలికాం సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న జీఎస్ఎంఏ ఛైర్మన్‌గా 2017 జనవరిలో ఎవరు బాధ్యతలు స్వీకరించారు?

ఎ) అనిల్ అంబానీ బి) హిమాంశు కపాడియా

సి) సునీల్ మిత్తల్ డి) ముకేశ్ అంబానీ

**12.** స్టార్ ప్లస్, బీసీసీఐలు సంయుక్తంగా చేపట్టిన 'నయీ సోంచ్' అనే కార్యక్రమం కోసం టీమిండియా క్రికెటర్లు ఇటీవల న్యూజిలాండ్‌తో ఏ నగరంలో జరిగిన వన్డే మ్యాచ్‌లో తొలిసారిగా అమ్మ గొప్పతనానికి గుర్తుగా తల్లి పేర్లతో ఉన్న జెర్సీలను ధరించారు?

ఎ) విశాఖపట్నం బి) బెంగళూరు సి) ముంబయి డి) కోల్‌కతా

**13.** ఇటీవల కేంద్ర ప్రభుత్వం పునర్ వ్యవస్థీకరించిన 'సంస్కృతిపై కేంద్ర సలహా బోర్డు (సీఏబీసీ)'లో సభ్యుల సంఖ్య ఎంత?

ఎ) 13 బి) 23 సి) 33 డి) 43

**14.** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఏ రోజున పెద్ద నోట్ల రద్దు ప్రకటన చేసింది?

ఎ) 2016, సెప్టెంబరు 8 బి) 2016, అక్టోబరు 8

సి) 2016, నవంబరు 8 డి) 2016, డిసెంబరు 8

**15.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) 2016-î[a] నవంబరు 8న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కీలక పోలింగ్ ఘట్టాన్ని నిర్వహించారు.

2) అమెరికా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రిపబ్లికన్ పార్టీకి చెందిన డొనాల్డ్ ట్రంప్ 2017, జనవరి 20న ప్రమాణ స్వీకారం చేశారు.

3) డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నిక కాక ముందు మసాచూసెట్స్ రాష్ట్ర గవర్నర్‌గా వ్యవహరించారు.

ఎ) 1 మాత్రమే సరైంది బి) 1, 2 మాత్రమే సరైనవి

సి) 1, 3 మాత్రమే సరైనవి డి) పైవన్నీ సరైనవే

**16.** తమిళనాడుకు చెందిన సంప్రదాయ క్రీడ జల్లికట్టుపై సుప్రీంకోర్టు ఏ సంవత్సరంలో నిషేధం విధించింది?

ఎ) 2013 బి) 2014 సి) 2015 డి) 2016

**17.** 'ఆంఖ్ ఆ ధన్య చే' అనే పద్య సంకలనాన్ని ఎవరు రచించారు?

ఎ) నరేంద్ర మోదీ బి) ప్రణబ్ ముఖర్జీ సి) సోనియా గాంధీ డి) మాయావతి

**18.** ప్రతిష్ఠాత్మక 'ఇంటర్నేషనల్ ప్రెస్ ఫ్రీడమ్' పురస్కారాన్ని 2016లో గెల్చుకున్న భారత పాత్రికేయురాలు?

ఎ) నందినీ గోస్వామి బి) మాలినీ సుబ్రహ్మణ్యం

సి) స్వాతి దండేకర్ డి) సుమతీ శర్మ

**19.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) క్యూబా మాజీ అధ్యక్షుడు ఫిడెల్ క్యాస్ట్రో 2016, నవంబరు 26న రాజధాని హవానాలో మరణించారు.

2) 1959 నుంచి 2008 వరకు ప్రధానమంత్రిగా, అధ్యక్షుడిగా ఫిడెల్ క్యాస్ట్రో క్యూబాను అప్రతిహతంగా పాలించారు.

3) అమెరికా – క్యూబా మధ్య దీర్ఘకాలంపాటు దెబ్బతిన్న సంబంధాల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా 2016 మార్చిలో హవానాలో పర్యటించడం చరిత్రాత్మకంగా నిలిచిపోయింది.

ఎ) 1 మాత్రమే సరైంది బి) 1, 2 మాత్రమే సరైనవి

సి) 1, 3 మాత్రమే సరైనవి డి) పైవన్నీ సరైనవే

**20.** ఇకపై దేశవ్యాప్తంగా చిత్ర ప్రదర్శనలకు ముందు జాతీయ గీతాన్ని తప్పనిసరిగా వినిపించాల్సిందేనని సినిమా థియేటర్లను ఆదేశించిన సుప్రీంకోర్టు ధర్మాసనంలోని న్యాయమూర్తులను గుర్తించండి.

ఎ) జస్టిస్ ఎం.బి. లోకుర్, జస్టిస్ ఎస్.ఎ. బోబ్డె

బి) జస్టిస్ ఎల్. నాగేశ్వరరావు, జస్టిస్ ఎ.కె. గోయల్

సి) జస్టిస్ యు.యు. లలిత్, జస్టిస్ డి.వై. చంద్రచూడ్

డి) జస్టిస్ దీపక్ మిశ్రా, జస్టిస్ అమితవ్ రాయ్

**21.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2017 జనవరిలో ఏ పేరుతో చలన చిత్ర పురస్కారాలను ఏర్పాటు చేసింది?

ఎ) 'ఏనుగు' పురస్కారాలు　　బి) 'పులి' పురస్కారాలు

సి) 'గుర్రం' పురస్కారాలు　　డి) 'సింహ' పురస్కారాలు

**22.** 15వ ప్రవాస భారతీయ దినోత్సవాలను 2017, జనవరి 9న ఎక్కడ నిర్వహించారు?

ఎ) తిరుపతి　　బి) దిల్లీ　　సి) బెంగళూరు　　డి) ముంబయి

**23.** చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ 2017 పురుషుల సింగిల్స్ టైటిల్ విజేత?

ఎ) డానిల్ మెద్వదెవ్, రష్యా　　బి) రాబర్టో బౌటిస్టా అగట్, స్పెయిన్

సి) ఆండీ ముర్రే, బ్రిటన్　　డి) లియాండర్ పేస్, ఇండియా

**24.** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నూతన ఛైర్మన్‌గా 2017 జనవరిలో ఎవరు నియమితులయ్యారు?

ఎ) డేవిడ్ ఆర్ సిమ్లిహ్　　బి) డీపీ అగర్వాల్

సి) అల్కాసిరోహి　　డి) రజిని రజ్దాన్

**25.** పేద హిందువులను తిరుమలతోపాటు ప్రముఖ ఆలయాలకు ఉచితంగా తీసుకెళ్లే 'దివ్య దర్శనం' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడలో ఏ రోజున ప్రారంభించారు?

ఎ) 2017, జనవరి 1　　బి) 2017, జనవరి 2

సి) 2017, జనవరి 3　　డి) 2017, జనవరి 4

**26.** 2017, జనవరి 2న 'జన్మభూమి – మా ఊరు' నాలుగో విడత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ జిల్లాలో ప్రారంభించారు?

ఎ) ప్రకాశం　　బి) కర్నూలు　　సి) విశాఖపట్నం　　డి) గుంటూరు

**27.** 2016 డిసెంబరులో 'హార్ట్ ఆఫ్ ఆసియా' సదస్సును ఎక్కడ నిర్వహించారు?

ఎ) అమృత్‌సర్　　బి) కొలంబో　　సి) బీజింగ్　　డి) టోక్యో

**28.** మిస్ వరల్డ్ – 2016 టైటిల్ విజేత?

ఎ) యరిట్జా రెయాస్, డొమినికన్ రిపబ్లిక్　　బి) నటాషా మాన్యుయెలా, ఇండోనేసియా

సి) లెంటీ ఫ్రాన్స్, బెల్జియం　　డి) స్టెఫానీ డెల్‌వాలె, ప్యూర్టో రికా

**29.** భారత్ తరపున ట్రిపుల్ సెంచరీ సాధించిన క్రికెటర్లను గుర్తించండి.

1. వీరేంద్ర సెహ్వాగ్　　2. సచిన్ తెందూల్కర్

3. రాహుల్ ద్రవిడ్　　4. కరుణ్ నాయర్

ఎ) 1, 2　　బి) 2, 3　　సి) 1, 3　　డి) 1, 4

**30.** ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యూఈఎఫ్) సదస్సును 2017 జనవరిలో ఎక్కడ నిర్వహించారు?

ఎ) న్యూయార్క్ బి) దావోస్ సి) జెనీవా డి) పారిస్

**31.** కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల దేశవ్యాప్తంగా నమోదైన ఎన్ని రాజకీయ పార్టీల గుర్తింపును రద్దు చేసింది?

ఎ) 155 బి) 255 సి) 355 డి) 455

**32.** 5వ అంతర్జాతీయ కూచిపూడి నాట్య సమ్మేళనాన్ని 2016 డిసెంబరులో ఎక్కడ నిర్వహించారు?

ఎ) విశాఖపట్నం బి) తిరుపతి సి) విజయవాడ డి) కర్నూలు

**33.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) ప్రముఖ బెంగాలీ కవి శంఖ ఘోష్‌కు ప్రతిష్ఠాత్మక జ్ఞానపీఠ్ పురస్కారం – 2016ను ప్రకటించారు.

2) శంఖ ఘోష్ విశ్వకవి రవీంద్రుడి సాహిత్యంపై విస్తృత పరిశోధనలు చేశారు.

3) 'అదిమ్ లతా గుల్మోమే' 'ముర్ఖా బారో', 'కబీర్ అభిప్రాయ్', 'బాబాదర్ ప్రార్థనా' లాంటి కవితలను ఘోష్ రచించారు.

ఎ) 1 మాత్రమే సరైంది బి) 1, 2 మాత్రమే సరైనవి

సి) 1, 3 మాత్రమే సరైనవి డి) పైవన్నీ సరైనవే

**34.** ఏ దేశానికి తొలి మహిళా అధ్యక్షురాలిగా రికార్డు సృష్టించిన పార్క్ గ్యున్ హై ఇటీవల అవినీతి ఆరోపణలతో పార్లమెంటు అభిశంసనకు గురై పదవికి రాజీనామా చేశారు?

ఎ) దక్షిణ కొరియా బి) ఫిలిప్పీన్స్ సి) ఉత్తర కొరియా డి) ఇండోనేసియా

**35.** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం ఏరోజు?

ఎ) ఫిబ్రవరి 1 బి) ఫిబ్రవరి 2 సి) ఫిబ్రవరి 3 డి) ఫిబ్రవరి 4

**36.** యూరోపియన్ యూనియన్ (ఈయూ) కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?

ఎ) పారిస్ బి) బ్రసెల్స్ సి) రోమ్ డి) వియన్నా

**37.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

1) 28 ఐరోపా దేశాల కూటమి (ఈయూ) నుంచి 2016 జూన్‌లో బ్రిటన్ బయటకు వచ్చిన ఘటనలో బ్రెగ్జిట్‌గా పిలుస్తున్నారు.

2) బ్రెగ్జిట్ నేపథ్యంలో బ్రిటన్ ప్రధాని డేవిడ్ కామెరాన్ ప్రధాని పదవికి రాజీనామా చేశారు.

3) డేవిడ్ కామెరాన్ స్థానంలో బ్రిటన్ ప్రధానమంత్రిగా థెరెసా మే బాధ్యతలు స్వీకరించారు. బ్రిటన్ చరిత్రలో ఒక మహిళ ప్రధాన మంత్రి పదవిని చేపట్టడం ఇదే తొలిసారి.

ఎ) 1 మాత్రమే సరైంది బి) 1, 2 మాత్రమే సరైనవి

సి) 1, 3 సరైనవి డి) పైవన్నీ సరైనవే

**38.** పోర్చుగల్ మాజీ ప్రధాని అంటోనియో గుటెరస్ 2017, జనవరి 1న ఐక్యరాజ్య సమితికి ఎన్నో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు?

ఎ) 8 బి) 9 సి) 10 డి) 11

**39.** వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు ఉద్దేశించిన పారిస్ ఒప్పందం ఏ రోజు నుంచి అమల్లోకి వచ్చింది?

ఎ) 2016, సెప్టెంబరు 4 బి) 2016, అక్టోబరు 4

సి) 2016, నవంబరు 4 డి) 2016, డిసెంబరు 4

**40.** 2016 ఫిబ్రవరిలో అంతర్జాతీయ యుద్ధ నౌకల ప్రదర్శనను ఎక్కడ నిర్వహించారు?

ఎ) చెన్నై బి) విశాఖపట్నం సి) కోల్‌కతా డి) ముంబయి

**41.** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఎన్నో జయంతి సందర్భంగా 2016, ఏప్రిల్ 14న ఆయన జన్మస్థలమైన మధ్యప్రదేశ్‌లోని మౌ గ్రామంలో ప్రధాని నరేంద్ర మోదీ 'గ్రామ్ ఉదయ్ సే భారత్ ఉదయ్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రారంభించారు?

ఎ) 110 బి) 115 సి) 120 డి) 125

**42.** 'ఏక్ భారత్ – శ్రేష్ఠ్ భారత్' కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది?

ఎ) తెలంగాణ బి) చండీగఢ్ సి) పంజాబ్ డి) కర్ణాటక

**43.** దేశ వ్యవసాయ రంగానికి ఇతోధిక సేవలు అందించే లక్ష్యంతో ఇస్రో 'రిసోర్స్ శాట్ – 2ఏ' ఉపగ్రహాన్ని 2016, డిసెంబరు 7న ఏ రాకెట్ ద్వారా షార్ నుంచి విజయవంతంగా ప్రయోగించింది?

ఎ) పీఎస్ఎల్‌వీ – సీ 34 బి) పీఎస్ఎల్‌వీ – సీ 35

సి) పీఎస్ఎల్‌వీ – సీ 36 డి) పీఎస్ఎల్‌వీ – సీ 37

**44.** 2016, డిసెంబరు 5న చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో మరణించిన తమిళనాడు ముఖ్యమంత్రి జె.జయలలిత అసలు పేరు ఏమిటి?

ఎ) జయవల్లి బి) కోమలవల్లి సి) వేదవల్లి డి) శ్రీవల్లి

**45.** పదవులు – అధిపతులకు సంబంధించి సరైన జత / జతలను గుర్తించండి.

1. నౌకాదళాధిపతి – అడ్మిరల్ సునీల్ లాంబా
2. సైన్యాధిపతి – జనరల్ బిపిన్ రావత్
3. వైమానిక దళాధిపతి – ఎయిర్ చీఫ్ మార్షల్ బీఎస్ ధనోవా

ఎ) 1 మాత్రమే సరైంది బి) 1, 2 మాత్రమే సరైనవి

సి) 2, 3 మాత్రమే సరైనవి డి) పైవన్నీ సరైనవే

**46.** దేశవ్యాప్తంగా పరిశుభ్ర నగరాల ఎంపిక కోసం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ 'స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే – 2017'ను ఏ రోజున ప్రారంభించింది?

ఎ) జనవరి 1 బి) జనవరి 2 సి) జనవరి 3 డి) జనవరి 4

**47.** 'మిస్ యూనివర్స్ – 2016' టైటిల్ విజేత ఎవరు?

ఎ) ఇరిస్ మిటె నాయిరె, ఫ్రాన్స్ బి) ఆండ్రియా టోవర్, కొలంబియా

సి) మేరీ ఎస్తేర్, కెన్యా డి) మాక్సిన్ మెడినా, ఫిలిప్పీన్స్

**48.** 2017, ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ లోక్‌సభలో ప్రవేశపెట్టిన 2017 – 18 కేంద్ర బడ్జెట్‌లో మొత్తం వసూళ్లు (రెవెన్యూ వసూళ్లు + మూలధన వసూళ్లు) ఎన్ని కోట్ల రూపాయలుగా అంచనా వేశారు?

ఎ) 20,46,735 బి) 21,46,735 సి) 22,46,735 డి) 23,46,735

**49.** అమెరికా నూతన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత డొనాల్డ్ ట్రంప్ స్వయంగా ఫోను చేసి మాట్లాడిన దేశాధినేతల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నోవారు?

ఎ) రెండో బి) మూడో సి) నాలుగో డి) అయిదో

**50.** 2017 భారత గణతంత్ర దినోత్సవ వేడుకల ముఖ్య అతిథి ఎవరు?

ఎ) జపాన్ ప్రధానమంత్రి షింజో అబే

బి) ఫ్రాన్స్ అధ్యక్షుడు ఫ్రాంకోయిస్ హోలాండే

సి) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

డి) యూఏఈ యువరాజు మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్

**51.** భారత ప్రభుత్వ చట్టం, – 1935 పై వ్యాఖ్యానిస్తూ 'హిట్లర్, ముస్సోలినీలకు ఉన్నన్ని అధికారాలు గవర్నర్ జనరల్‌కు ఇచ్చారు, ఒక కలం పోటుతో రాజ్యాంగాన్ని చింపిరి కాగితాల కట్టనుచేసి అతడు ఏ శాసనాన్నైనా ప్రజలపై రుద్దగలడు' అన్నది ఎవరు?

ఎ) ఉడ్రోవిల్సన్ బి) గాంధీజీ

సి) విన్‌స్టన్ చర్చిల్ డి) జవహర్‌లాల్ నెహ్రూ

**52.** కిందివాటిని సరిగా జతపరచండి.

1) రాయల్ కమిషన్ ఎ) 1945

2) సప్రూ కమిటీ బి) 1932

3) క్రిప్స్ మిషన్ సి) 1907

4) మెక్‌డొనాల్డ్ ప్రకటన డి) 1942

ఎ) 1-సి, 2-ఎ, 3-బి, 4-డి బి) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

సి) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి డి) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి

**53.** డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా (Due Process of Law) అంటే ఏమిటి?

ఎ) చట్టం నిర్ధారించిన పద్ధతి

బి) ప్రభుత్వం చేసిన పని సక్రమం అయినప్పటికీ, ఆ పనిని చేయడానికి ఎంచుకున్న ప్రక్రియ సక్రమంగా లేకపోతే చెల్లదు

సి) ఒక వ్యక్తి చేసిన తప్పుకు ఒకసారి కంటే ఎక్కువ శిక్ష వేయరాదు

డి) ఎ, బి, సి సరైనవి

**54.** భారత స్వాతంత్ర్య చట్టం – 1947లోని సెక్షన్‌లు లేదా క్లాజుల సంఖ్య?

ఎ) 20 బి) 25 సి) 29 డి) 33

**55.** సుప్రీంకోర్టు ఏ కేసులో 'లౌకిక' అనే పదానికి స్పష్టమైన వివరణ ఇచ్చింది?

ఎ) బిజయ్ ఎమాన్యూల్ Vs కేరళ (1986)

బి) స్టానిస్‌లాస్ Vs మధ్యప్రదేశ్ (1977)

సి) సెయింట్ జేవియర్ కాలేజ్ Vs గుజరాత్ (1974)

డి) కేశవానంద భారతి Vs కేరళ ప్రభుత్వం (1973)

**56.** కిందివాటిలో ఏక కేంద్ర లక్షణం కానిది?

ఎ) అఖిల భారత సర్వీసులు బి) రాజ్యాంగ ఆధిక్యత

సి) ఏకీకృత న్యాయవ్యవస్థ డి) రాష్ట్రపతికి అత్యవసర అధికారాలు ఉండటం

**57.** సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను వేరు చేసి అమలు చేసిన సంవత్సరం (విలియం అక్‌వర్త్ కమిటీ సిఫారసుల మేరకు) ఏది?

ఎ) 1921 బి) 1924 సి) 1926 డి) 1935

**58.** పాకెట్ వీటో అంటే ఏమిటి?

ఎ) బిల్లును ఆమోదించడం

బి) బిల్లును పునఃపరిశీలనకు పంపడం

సి) బిల్లుపై స్పందించకుండా ఉండటం

డి) బి, సి లు సరైనవి

**59.** లోక్‌సభ మొత్తం సభ్యుల్లో 1/10 వ వంతు మంది సభ్యుల సంతకాలతో లోక్‌సభను సమావేశపరచమని స్పీకర్‌కు ఒక నోటీస్ అందిస్తే, ఆ నోటీస్‌ను స్పీకర్ రాష్ట్రపతికి సమర్పించిన తర్వాత ఎన్ని రోజుల్లో లోక్‌సభను సమావేశపరచాల్సి ఉంటుంది?

ఎ) 14 రోజులు　బి) 10 రోజులు　సి) 15 రోజులు　డి) 30 రోజులు

**60.** రాష్ట్రం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించే సభ్యుల సంఖ్య ఆధారంగా రాష్ట్రాలను ఆరోహణ క్రమంలో గుర్తించండి.

ఎ) కేరళ, ఒడిశా, కర్ణాటక, మధ్యప్రదేశ్

బి) ఒడిశా, కేరళ, మధ్యప్రదేశ్, కర్ణాటక

సి) ఒడిశా, కేరళ, కర్ణాటక, మధ్యప్రదేశ్

డి) కేరళ, ఒడిశా, మధ్యప్రదేశ్, కర్ణాటక

**61.** సుప్రీంకోర్టుకు ఉన్న పునఃసమీక్షాధికారాన్ని తెలిపే రాజ్యాంగ నిబంధన ఏది?

ఎ) నిబంధన 137　బి) నిబంధన 138　సి) నిబంధన 139　డి) నిబంధన 143

**62.** భారతదేశంలో రాష్ట్రాల విధాన సభలో 60 మంది సభ్యులున్న రాష్ట్రాల సంఖ్య?

ఎ) 3　బి) 4　సి) 5　డి) 6

**63.** రాష్ట్రపతిగా పోటీ చేసే వ్యక్తిని ఎన్నికల గణంలోని ఎంతమంది సభ్యులు ప్రతిపాదించాలి?

ఎ) 150　బి) 100　సి) 50　డి) 10

**64.** ఉత్తర భారతదేశంలోని 9 రాష్ట్రాల శాసన సభలను 1977లో రద్దు చేసిన రాష్ట్రపతి?

ఎ) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్　బి) బి.డి. జెట్టి

సి) నీలం సంజీవ రెడ్డి　డి) జ్ఞానీ జైల్‌సింగ్

**65.** పార్లమెంటరీ కార్యకలాపాల్లో కింది ఏ అంశంలో చర్చ ఉంటుంది, కానీ ఓటింగ్ ఉండదు?

ఎ) వాయిదా తీర్మానం　బి) సావధాన తీర్మానం

సి) అవిశ్వాస తీర్మానం　డి) ఎ, బి సరైనవి

**66.** కిందివారిలో సుప్రీంకోర్టు సలహాను కోరని రాష్ట్రపతి ఎవరు?

ఎ) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్　బి) శంకర్ దయాళ్ శర్మ

సి) ఎ.పి.జె. అబ్దుల్ కలాం　డి) జ్ఞానీ జైల్‌సింగ్

**67.** కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విధుల్లో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించి 2G స్పెక్ట్రమ్ కేసు (స్కామ్)ను వెలుగులోకి తెచ్చింది ఎవరు?

ఎ) శశికాంత్ శర్మ　బి) V.N. కౌల్

సి) వినోద్‌రాయ్　డి) వి.కె. షుంగ్లు

**68.** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు సంబంధించిన కమిటీల వరుస క్రమాన్ని గుర్తించండి.

1) అరవింద్ వర్మ కమిటీ　2) నిగవేకర్ కమిటీ

3) వై.కె. అలఘ్ కమిటీ　4) పి.సి. హోతా కమిటీ

ఎ) 3, 4, 2, 1　బి) 3, 4, 1, 2　సి) 4, 2, 1, 3　డి) 4, 1, 2, 3

**69.** రాష్ట్రాలకు ఏ పన్ను విధించే అధికారం లేదు?

ఎ) వినోద పన్ను　బి) వారసత్వ పన్ను　సి) వృత్తి పన్ను　డి) స్థిరాస్తి పన్ను

**70.** న్యాయ సమీక్షాధికారం రాజ్యాంగ మౌలిక లక్షణాల్లో అంతర్భాగం అని దాన్ని పరిమితం చేయడం లేదా పూర్తిగా తీసివేయడం జరగదని సుప్రీంకోర్టు ఏ వివాదంలో తీర్పు ఇచ్చింది?

ఎ) కేశవానంద భారతి Vs కేరళ ప్రభుత్వం కేసు (1973)

బి) మినర్వామిల్స్ Vs యూనియన్ ఆఫ్ ఇండియా (1980)

సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్ ప్రభుత్వం (1967)

డి) ఇందిరా సహానీ Vs యూనియన్ ఆఫ్ ఇండియా (1992)

**71.** VIవ షెడ్యూల్ కింది ఏ రాష్ట్రాల్లోని షెడ్యూల్డ్ ప్రాంతాలు, తెగలకు సంబంధించిన పరిపాలన, నియంత్రణ గురించి తెలియజేస్తుంది?

ఎ) అసోం, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్

బి) అసోం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్

సి) అసోం, మేఘాలయ, త్రిపుర, మిజోరాం

డి) మణిపూర్, మిజోరాం, త్రిపుర, నాగాలాండ్

**72.** కేంద్ర – రాష్ట్ర సంబంధాలకు సంబంధించి ఎం.ఎం. పూంఛీ కమిషన్ సూచించని అంశం?

ఎ) గవర్నర్ విచక్షణాధికారాల పరిధిని తగ్గించాలి.

బి) గవర్నర్ తొలగింపునకు రాష్ట్ర శాసనసభలో మహాభియోగ తీర్మానం.

సి) నిబంధన 356 ప్రకారం విధించే అత్యవసర నిబంధన స్థానికీకరణ.

డి) అఖిల భారత సర్వీసులను విస్తరించాలి.

**73.** రాష్ట్రాలకు ప్రత్యేక హోదా విధానాన్ని మొదటిసారిగా సూచించిన ఆర్థిక సంఘం?

ఎ) 5వ　　బి) 7వ　　సి) 9వ　　డి) 11వ

**74.** కిందివారిలో నీతి ఆయోగ్ పాలక మండలిలో సభ్యులు కానివారిని గుర్తించండి.

1) రాష్ట్రాల గవర్నర్లు　　2) రాష్ట్రాల ముఖ్యమంత్రులు

3) రాష్ట్రాల ఆర్థిక మంత్రులు　　4) కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు

ఎ) 1, 4　　బి) 2, 3　　సి) 1, 3　　డి) 2, 1

**75.** చట్టపరమైన ఆధారం లేకుండా పన్నులు విధించరాదని తెలిపే రాజ్యాంగ నిబంధన ఏది?

ఎ) నిబంధన 265　　బి) నిబంధన 280　　సి) నిబంధన 267　　డి) నిబంధన 281

**76.** భారత రాజకీయ వ్యవస్థను 'సహకార సమాఖ్య'గా వర్ణించింది ఎవరు?

ఎ) కె.సి. వేర్　　బి) గ్రాన్‌విల్లె ఆస్టిన్

సి) ఐవర్ జెన్నింగ్స్　　డి) బి.ఆర్. అంబేడ్కర్

**77.** కిందివాటిలో సాధారణ మెజారిటీతో సవరించడానికి అవకాశం ఉన్న అంశం ఏది?

ఎ) ప్రాథమిక విధులు　　బి) రాజ్యసభలో రాష్ట్రాల ప్రాతినిధ్యం

సి) ఎన్నికల సంఘం అధికారాలు　　డి) పార్లమెంటులో సభ్యులకు ఉన్న ప్రత్యేక అధికారాలు

**78.** జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం (1953) ను 'నిశ్శబ్ద విప్లవం'గా వర్ణించింది ఎవరు?

ఎ) బల్వంత్‌రాయ్ మెహతా　　బి) అశోక్ మెహతా

సి) జవహర్‌లాల్ నెహ్రూ　　డి) బి.ఆర్. అంబేడ్కర్

**79.** జిల్లా స్థాయి ప్రణాళికా సంఘాన్ని తెలియజేసే రాజ్యాంగ నిబంధన?

ఎ) నిబంధన 243 – ZD
బి) నిబంధన 243 – ZB
సి) నిబంధన 243 – ZC
డి) నిబంధన 243 – ZA

**80.** గ్రామసభను సంవత్సరానికి 'రెండుసార్లు' సమావేశపరచడంలో విఫలమైతే కిందివారిలో ఎవరిని పదవి నుంచి తొలగిస్తారు?

ఎ) గ్రామ పంచాయతీ కార్యదర్శి
బి) గ్రామ పంచాయతీ సర్పంచ్
సి) ఎ, బి సరైనవి
డి) ఎవరూ బాధ్యులు కాదు

**81.** రాజ్యాంగం రూపొందించే సమయంలో ఏర్పాటైన నియమావళి కమిటీ (రూల్స్ కమిటీ) అధ్యక్షుడు ఎవరు?

ఎ) జవహర్‌లాల్ నెహ్రూ
బి) సర్దార్ వల్లభాయ్ పటేల్
సి) డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్
డి) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్

**82.** 'మండల్ కమిషన్'ను నియమించిన ప్రధాన మంత్రి?

ఎ) వి.పి. సింగ్
బి) లాల్‌బహదూర్ శాస్త్రి
సి) మొరార్జీ దేశాయ్
డి) పి.వి. నరసింహారావు

**83.** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 1969లో – కాంగ్రెస్ (O), కాంగ్రెస్ (R) గా విడిపోయింది. 'O' , 'R' ఆంగ్ల అక్షరాలు (వరుసగా) దేన్ని సూచిస్తాయి?

ఎ) O – Old (ఓల్డ్); R – Rare (రేర్)
బి) O – Organisation (ఆర్గనైజేషన్); R – Requisition (రిక్విజిషన్)
సి) O – Old (ఓల్డ్); R – Rajiv (రాజీవ్)
డి) O – Organisation (ఆర్గనైజేషన్); R – Reorganised (రీఆర్గనైజ్డ్)

**84.** జయలలిత మొదటిసారిగా ఏ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు?

ఎ) 1989 బి) 1991 సి) 1987 డి) 1996

**85.** ఒక ప్రాంతీయ పార్టీ అయిన తెలుగుదేశం భారత లోక్‌సభ చరిత్రలో మొదటిసారిగా అత్యధిక స్థానాలు పొందిన రెండో పార్టీగా నిలిచి, ప్రధాన ప్రతిపక్షంగా నిలిచింది. ఎన్నో లోక్‌సభలో ఈ ఘనతను సాధించింది?

ఎ) 8వ బి) 9వ సి) 10వ డి) 11వ

**86.** పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కింది ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా సవరించారు?

ఎ) 91వ బి) 93వ సి) 94వ డి) 86వ

**87.** ప్రత్యేక రాష్ట్రాల డిమాండ్‌కు సంబంధించి కిందివాటిని జతపరచండి.

| **జాబితా – ఎ** | **జాబితా – బి** |
|---|---|
| 1) పశ్చిమ్ బంగ | ఎ) డార్జిలింగ్ |
| 2) ఉత్తర్ ప్రదేశ్ | బి) బోడోలాండ్ |
| 3) కర్ణాటక | సి) బుందేల్‌ఖండ్ |
| 4) అసోం | డి) బెల్గాం |

ఎ) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
బి) 1-ఎ, 2-సి, 3-డి, 4-బి
సి) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి
డి) 1-సి, 2-బి, 3-డి, 4-ఎ

**88.** ఆంధ్రప్రదేశ్ విభజనపై శ్రీ కృష్ణ కమిటీ నివేదిక సూచించిన 6 ప్రత్యామ్నాయాలు లేదా సిఫారసుల్లో ఎన్నోది అమలు చేశారు?

ఎ) 3 బి) 4 సి) 5 డి) 6

**89.** లోక్‌పాల్, లోకాయుక్త చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

ఎ) 2014, జనవరి బి) 2012, జనవరి సి) 2013, డిసెంబరు డి) 2011, డిసెంబరు

**90.** సమాచార హక్కు చట్టం, 2005లో కింది ఏ అంశం లేదా అంశాలకు మినహాయింపు ఉంది?

1) ప్రభుత్వ సైనిక వ్యూహాలు

2) ప్రభుత్వానికి సంబంధించిన రికార్డులు

3) ప్రభుత్వ పత్రికా ప్రకటనలు

4) ప్రభుత్వ అధికారి వద్ద ఉండే ప్రైవేటు సంస్థల వివరాలు

ఎ) 1, 3 మాత్రమే బి) 4 మాత్రమే సి) 1 మాత్రమే డి) 1, 4 మాత్రమే

**91.** జాతీయ షెడ్యూల్డ్ కులాలు, తెగల కమిషన్‌లకు సంబంధించి సరైంది ఏది?

1) షెడ్యూల్డ్ కులాలు, తెగల కమిషన్ ఏర్పాటు – 1978

2) జాతీయ షెడ్యూల్డ్ కులాలు, తెగల కమిషన్ – 1987

3) జాతీయ షెడ్యూల్డ్ కులాలు, తెగల కమిషన్‌కు రాజ్యాంగ హోదా – 1990

4) 89వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా SC, STల జాతీయ కమిషన్ విభజన, షెడ్యూల్డ్ తెగలకు ప్రత్యేక కమిషన్ – 2004

ఎ) 2 మాత్రమే సరైంది బి) 2, 4 సరైనవి

సి) 1, 3 మాత్రమే సరైనవి డి) అన్నీ సరైనవి

**92.** ఎస్సీ జాతీయ కమిషన్ విడుదల చేసే e–మ్యాగజీన్ పేరు?

ఎ) సంపూర్ణ క్రాంతి వాణి బి) ఆకాశవాణి

సి) అనుశుచిత్ జాతి వాణి డి) అభ్యుదయ జాతి వాణి

**93.** ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళికకు చట్టబద్ధత కల్పించిన మొదటి రాష్ట్రం?

ఎ) ఆంధ్రప్రదేశ్ బి) తమిళనాడు సి) మహారాష్ట్ర డి) కర్ణాటక

**94.** ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్లు, జాతీయ మానవ హక్కుల కమిషన్ పదవీ కాలం వరుసగా?

ఎ) 4 సంవత్సరాలు, 4 సంవత్సరాలు, 2 సంవత్సరాలు, 2 సంవత్సరాలు

బి) 3 సంవత్సరాలు, 3 సంవత్సరాలు, 3 సంవత్సరాలు, 3 సంవత్సరాలు

సి) 3 సంవత్సరాలు, 3 సంవత్సరాలు, 3 సంవత్సరాలు, 5 సంవత్సరాలు

డి) 3 సంవత్సరాలు, 3 సంవత్సరాలు, 5 సంవత్సరాలు, 5 సంవత్సరాలు

**95.** కిందివాటిలో మైనారిటీలకు సంబంధించి నియమించిన కమిటీ లేదా కమీషన్?

ఎ) మండల కమిషన్ బి) రాజేంద్రసింగ్ సచార్ కమిటీ

సి) కాకా కాలేల్కర్ కమిషన్ డి) ఎ, బి, సి సరైనవి

**96.** కిందివాటిలో సరికానిది?

ఎ) ప్రభుత్వ ఖాతాల సంఘం – 1921 బి) అంచనాల సంఘం – 1950

సి) ప్రభుత్వరంగ సంస్థల సంఘం – 1954 డి) ప్రభుత్వ వాగ్దానాలపై కమిటీ – 1953

**97.** పార్లమెంటరీ కమిటీలు తమ నివేదికలను ఎవరికి అందజేస్తాయి?

ఎ) లోక్‌సభ స్పీకర్ బి) రాష్ట్రపతి సి) ప్రధానమంత్రి డి) ఉపరాష్ట్రపతి

**98.** 'నిష్పాక్షికత, రాజ్యాంగ ఔచిత్యం, పారదర్శకత' ఈ 3 లక్షణాలు రాష్ట్రపతికి ఉండాల్సిన లక్షణాలుగా పేర్కొన్నది?

ఎ) జ్ఞానీ జైల్‌సింగ్ బి) ఆర్. వెంకట్రామన్ సి) కె.ఆర్. నారాయణన్ డి) ఎ.పి.జె. అబ్దుల్ కలాం

**99.** 'రిట్లు' జారీచేసే అధికారాన్ని పార్లమెంటు ఒక చట్టం ద్వారా, సుప్రీంకోర్టు అధికారులకు భంగం కలుగకుండా స్థానిక కోర్టులు, జిల్లా కోర్టులకు కూడా కల్పించవచ్చు అని తెలిపే నిబంధన?

ఎ) నిబంధన 32 (1) బి) నిబంధన 32 (2) సి) నిబంధన 13 డి) నిబంధన 32 (3)

**100.** కింది ఏ బిల్లుల విషయంలో లోక్‌సభ, రాజ్యసభలకు సమాన అధికారాలుంటాయి?

ఎ) సాధారణ బిల్లు, ఆర్థిక బిల్లు బి) ఆర్థిక బిల్లు, రాజ్యాంగ సవరణ బిల్లు

సి) రాజ్యాంగ సవరణ బిల్లు, సాధారణ బిల్లు డి) ఏదీకాదు

**101.** బ్రిటిష్‌వారు భారత్‌లో సంపద దోపిడీకి అనుసరించిన విధానాలు ఏవి?

1) వర్తక విధానాలు 2) వ్యయాలు, చెల్లింపులు

3) మేనేజింగ్ ఏజెన్సీ పద్ధతి 4) అటవీ ఉత్పత్తుల పెంపు

ఎ) 1, 2, 4 బి) 2, 3, 4 సి) 3, 4 డి) 1, 2, 3

**102.** కిందివాటిలో సరికానిది?

ఎ) సంపద దోపిడీ అధ్యయనం – దాదాభాయ్ నౌరోజీ

బి) బ్రిటిష్ పాలనకు ముందు ప్రధాన వర్తక కేంద్రాలు – సూరత్, మీర్జాపూర్

సి) 1868లో దాదాభాయ్ నౌరోజీ ప్రకారం తలసరి ఆదాయం రూ.20

డి) రైత్వారీ పద్ధతి – విలియం బెంటింక్

**103.** కాకతీయుల కాలంలో స్వదేశీ, విదేశీ వ్యాపారం నిర్వహించిన వర్గాలు?

ఎ) వైశ్యులు బి) బలిజలు సి) సెట్టు డి) అందరూ

**104.** బ్రిటిష్‌వారు భారతదేశంలో భూసేకరణ చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు?

ఎ) 1894 బి) 1857 సి) 1941 డి) 1926

**105.** అల్లావుద్దీన్ ఖిల్జీ వద్ద 'అమిల్' అనే ఉద్యోగ వర్గ విధి ఏమిటి?

ఎ) రైతుల నుంచి ప్రత్యక్షంగా పన్ను వసూలు చేయడం.

బి) వర్తకుల నుంచి పరోక్షంగా పన్ను వసూలు చేయడం.

సి) రైతుల నుంచి పరోక్షంగా పన్ను వసూలు చేయడం.

డి) కుమ్మరుల నుంచి ప్రత్యక్షంగా పన్ను వసూలు చేయడం.

**106.** 'అస్తవన' అనేది దేనికి సంబంధించిన అంశం?

ఎ) విజయ నగర రాజ్య రెవెన్యూ శాఖ బి) మొగలుల రెవెన్యూ శాఖ

సి) కాకతీయ వ్యవసాయ శాఖ డి) చోళ నీటిపారుదల శాఖ

**107.** మొగలుల కాలంలో బయట గ్రామానికి చెందిన కౌలు రైతులు ఎవరు?

ఎ) ఖుద్‌కాస్తులు బి) పాహీలు సి) ముజారియన్‌లు డి) బిడారులు

**108.** చోళులు సంతలపై విధించిన పన్ను?

ఎ) ఉప్పాయం | బి) శెట్టిరాయ్

సి) పాడి కావల్ కూలి | డి) అంగడి పట్టం

**109.** భూసేకరణలో ప్రభుత్వానికి ఏకస్వామ్య అధికారం ఉందని తెలిపిన చట్టం ఏది?

ఎ) భూసేకరణ చట్టం – 1861 | బి) భూసేకరణ చట్టం – 1894

సి) భూసేకరణ చట్టం – 1866 | డి) భూసేకరణ చట్టం – 1864

**110.** బ్రిటిష్ కాలంలో చేనేత రంగం తీవ్రంగా నష్టపోవడానికి కారణం ఏమిటి?

ఎ) రవాణా రంగాల వృద్ధి | బి) పన్నుల తగ్గింపు

సి) ఎగుమతుల పన్ను తగ్గింపు | డి) అన్నీ

**111.** మూడో పంచవర్ష ప్రణాళిక తీవ్ర వైఫల్యానికి కారణాలు-

1) చైనాతో యుద్ధం 2) పాకిస్థాన్‌తో యుద్ధం 3) కరవు కాటకాలు

ఎ) 1, 2 బి) 2, 3 సి) 1, 2, 3 డి) 1, 3

**112.** కిందివాటిలో 6వ ప్రణాళికా కాలంలో అమలు చేసిన పథకాలను వాటి ప్రారంభం ఆధారంగా వరుస క్రమంలో అమర్చండి.

1) జాతీయ గ్రామీణ ఉద్యోగ పథకం

2) పునర్నిర్మాణ ఇరవై సూత్రాల పథకం

3) జాతీయ విత్తన పథకం

ఎ) 1, 3, 2 బి) 2, 1, 3 సి) 1, 2, 3 డి) 3, 2, 1

**113.** కిందివాటిలో 8వ ప్రణాళికకు సంబంధించిన అంశాలు ఏవి?

1) మార్కెట్ ఆధారిత వృద్ధికి ప్రాధాన్యం | 2) ప్రభుత్వ పాత్ర పరిమితం చేయడం

3) వికేంద్రీకృత ప్రణాళికలు | 4) ఆర్థిక సరళీకృత విధానాల అమలు

ఎ) 1, 2, 3 బి) 2, 3, 4 సి) 1, 3, 4 డి) 1, 2, 3, 4

**114.** వికేంద్రీకృత ప్రణాళిక అమలులో నీతి ఆయోగ్ కింది ఏ వ్యూహం అమలు చేస్తుంది?

1) 'టీమ్ ఇండియా' విధానం | 2) సహకార ఫెడరలిజం భావన

3) గ్రామస్థాయి ప్రణాళిక వ్యూహం | 4) వ్యూహాత్మక, జాతీయ, ఆర్థిక మేథో విధానం

ఎ) 1, 2, 3 బి) 1, 2, 3, 4 సి) 2, 3, 4 డి) 1, 2, 4

**115.** కింది ఏ లక్ష్యాలు 12వ పంచవర్ష ప్రణాళిక కలిగి ఉంది?

1) 2017 నాటికి గ్రామీణ టెలి సాంద్రతను 70 శాతానికి పెంచడం.

2) 2017 నాటికి 90 శాతం మందికి బ్యాంకు సేవలు అందుబాటులోకి తీసుకురావడం.

3) వేగవంతమైన, సుస్థిర, మరింత సమ్మిళిత వృద్ధి సాధించడం.

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 2, 3 డి) 1, 3

**116.** విశాల పరిధికి లాభాలు, సమానావకాశాల కల్పన అందించే అభివృద్ధి భావన ఏది?

ఎ) సుస్థిర అభివృద్ధి | బి) సమ్మిళిత వృద్ధి

సి) ఆర్థికాభివృద్ధి | డి) సుస్థిర క్రమ అభివృద్ధి

**117.** కేంద్ర ప్రభుత్వ పథకాల పునర్ వ్యవస్థీకరణ కోసం ఏర్పాటు చేసిన కమిటీ ఏది?

ఎ) A.K. అఖిలాండేశ్వర్ బి) B.K. చతుర్వేది సి) రంగరాజన్ డి) Y.V. రెడ్డి

**118.** దేశంలో ప్రణాళికలు సామాజిక, సేవా రంగంలో కింది ఏ లక్ష్యాలు సాధించాయి?

1) ఆరోగ్య, విద్యా రంగాల్లో అభివృద్ధి

2) మరణాల రేటులో తగ్గుదల

3) జీవన ప్రమాణ స్థాయి, తలసరి ఆదాయంలో వృద్ధి

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 2, 3 డి) 1, 3

**119.** భారత పారిశ్రామిక రంగంలో అల్ప వినియోగ సమర్థతకు కారణాలు ఏవి?

1) విద్యుత్, బొగ్గు, రవాణా సదుపాయాల కొరత

2) కాటన్, మోటార్ వాహన రంగాలకు అల్ప డిమాండ్

3) తప్పుడు నమూనాలు

4) సాంకేతిక తప్పిదాలు

ఎ) 1, 2, 3 బి) 2, 3, 4 సి) 1, 2, 3, 4 డి) 1, 3, 4

**120.** 1991 పారిశ్రామిక చట్టం లక్ష్యాలు ఏవి?

1) MRTP చట్ట నిబంధనల నుంచి మినహాయింపు

2) ప్రభుత్వ పరిధి తగ్గింపు, నియంత్రణల తగ్గుదల

3) విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం

ఎ) 1, 2 బి) 1, 2, 3 సి) 2, 3 డి) 1, 3

**121.** కిందివాటిలో వాస్తవం ఏది?

1) మేక్ ఇన్ ఇండియా – 2014, సెప్టెంబరు 25

2) స్టార్టప్ ఇండియా – 2015, ఆగస్టు 15న ప్రకటించి 2016, జనవరి 16న ప్రారంభించారు.

ఎ) 1 బి) 1, 2 సి) 2 డి) ఏదీకాదు

**122.** నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను ఎప్పుడు ప్రారంభించారు?

ఎ) 2010, నవంబరు బి) 2011, డిసెంబరు సి) 2011, జనవరి డి) 2015, ఫిబ్రవరి

**123.** భారతదేశం జాతీయ రైతు విధానాన్ని ఎప్పుడు ఆమోదించింది?

ఎ) 2004 బి) 2005 సి) 2006 డి) 2007

**124.** 'నేషనల్ రిసెర్చ్ సెంటర్ ఆన్ ఇంటిగ్రేటెడ్ ఫామింగ్' అనే సంస్థకు ఇటీవల ఎక్కడ పునాది వేశారు?

ఎ) మోతిహరి, బిహార్ బి) లఖ్‌నవూ, ఉత్తర్‌ప్రదేశ్

సి) పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్ డి) ఏదీకాదు

**125.** 2017 – 18 బడ్జెట్‌లో వ్యవసాయం, అనుబంధ రంగాలకు కేటాయింపుల విలువ (రూ.కోట్లలో)?

ఎ) 18,351 బి) 58,663 సి) 68,331 డి) 91,861

**126.** 2015 – 2016 పారిశ్రామిక రంగ వృద్ధి రేటు?

ఎ) 7.4 బి) 5.2 సి) 8.6 డి) 11.2

**127.** సూక్ష్మ, చిన్న పరిశ్రమల ప్రాధాన్యతలు ఏవి?

1) పారిశ్రామిక వికేంద్రీకరణ
2) ఆదాయ అసమాన పంపిణీ
3) అల్ప మూలధనం
4) మంచి పారిశ్రామిక బంధాలు

ఎ) 1, 2, 3 బి) 1, 3, 4 సి) 3, 4 డి) 2, 3, 4

**128.** 'ప్రైవేటీకరణ'లో ఉండే అంశాలు?

ఎ) PSU లను పాక్షికంగా అమ్మడం.
బి) ప్రభుత్వ సంస్థల యాజమాన్యాన్ని బదిలీ చేయడం.
సి) ప్రభుత్వ సంస్థల్లో పెట్టుబడులను ఉపసంహరించడం.
డి) పైవన్నీ

**129.** కిందివాటిలో సరైన అంశం?

1) ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ చట్టం – 1948
2) ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ చట్టం – 1952

ఎ) 1 బి) 2 సి) 1, 2 డి) ఏదీకాదు

**130.** సరళీకరణ విధానాలు భారత వ్యవసాయ రంగంలో ఏ మార్పులు తెచ్చాయి?

1) వ్యవసాయ సబ్సిడీల పెంపు
2) వ్యవసాయ పరపతి సంస్థాపరం కావడం
3) తోటలు, పూల మొక్కల పెంపకం విస్తరించడం

ఎ) 1, 2 బి) 2, 3 సి) 1, 2, 3 డి) 2

**131.** అంతర్జాతీయ లాభాల కోసం ప్రపంచ మార్కెట్లతో మిళితమయ్యే విధానం ఏది?

ఎ) సరళీకరణ బి) ప్రైవేటీకరణ సి) ప్రపంచీకరణ డి) ఏదీకాదు

**132.** ఆర్థిక సంస్కరణల అనుకూల ప్రభావాలు ఏవి?

1) ప్రపంచ పోటీలో పాల్గొనే శక్తి పెరగడం
2) పేదరికంలో తగ్గుదల
3) జాతీయ ఆదాయంలో వృద్ధి
4) ప్రభుత్వ సంస్థల సమర్థత పెంపు

ఎ) 1, 2, 3 బి) 1, 2, 3, 4 సి) 2, 3, 4 డి) 1, 3, 4

**133.** 'నైరోబి ప్యాకేజీ' దేనికి సంబంధించిన వ్యవసాయం, ఆహార భద్రత సంబంధ అంశాల గురించి వివరిస్తుంది?

ఎ) IMF బి) IBRD సి) WTO డి) UNICEF

**134.** కిందివాటిలో ప్రధాన మంత్రి ముద్రా యోజన (ఏప్రిల్ 2015) పథకానికి సంబంధించినవి?

1) పునర్ సహాయం ద్వారా సూక్ష్మ సంస్థలకు రూ. 10 లక్షలు అందజేయడం.
2) 'శిశు' విభాగంలో గరిష్ఠంగా రూ. 50 వేలు ఇస్తారు.
3) 'కిషోర్' విభాగంలో రూ. 5 లక్షలు అందజేస్తారు.
4) 'తరుణ్' విభాగంలో రూ. 10 లక్షలు అందజేస్తారు.

ఎ) 1, 2, 3 బి) 2, 3, 4 సి) 1, 2, 3, 4 డి) 2, 3

**135.** గ్రామీణ రుణ గ్రస్తత ఫలితాలు ఏవి?

ఎ) అల్ప జీవన స్థాయి
బి) భూమిని కోల్పోవడం
సి) అల్ప సాంఘిక స్థాయి
డి) అన్నీ

**136.** కిందివాటిలో ఏది వాస్తవం?

1) నేషనల్ న్యూట్రిషన్ మిషన్ అధ్యక్షుడు ప్రధాని.

2) నేషనల్ న్యూట్రిషన్ పాలసీ – 2001

ఎ) 1, 2 బి) 1 సి) 2 డి) ఏదీకాదు

**137.** నాబార్డ్ ఆధీనంలో కింది ఏ నిధులను 2017 – 18 బడ్జెట్ ప్రతిపాదించింది?

1) దీర్ఘకాల సాగునీటి నిధి
2) డెయిరీ ప్రాసెసింగ్ అవస్థాపన నిధి
3) సూక్ష్మ సాగు నిధి
4) మహిళా రైతు నిధి

ఎ) 1, 2, 3 బి) 2, 3, 4 సి) 1, 3, 4 డి) 3, 4

**138.** 'ఉన్నత భారత్ అభియాన్' దేనికి చెందింది?

ఎ) IIT, IIM లు గ్రామాలను దత్తత తీసుకోవడం

బి) కేంద్రం రాష్ట్రాలను దత్తత తీసుకోవడం

సి) రాష్ట్రం జిల్లాలను దత్తత తీసుకోవడం

డి) జిల్లాలు గ్రామాలను దత్తత తీసుకోవడం

**139.** 2016 ఏప్రిల్ – సెప్టెంబరు మధ్య సహకార బ్యాంకుల నుంచి తీసుకున్న ఎన్ని కోట్ల రూపాయల స్వల్పకాల పంట రుణాల వడ్డీని కేంద్రం రద్దు చేసింది?

ఎ) 660 బి) 1200 సి) 1100 డి) 880

**140.** ఆర్థిక సంస్కరణలో ప్రధాన అంశాలు?

ఎ) సరళీకరణ బి) ప్రైవేటీకరణ సి) ప్రపంచీకరణ డి) అన్నీ

**141.** కింది ఏ విధానంలో భూమిశిస్తు వసూలు బాధ్యతను గ్రామపెద్ద కలిగి ఉంటారు?

ఎ) రైత్వారీ బి) జమిందారీ సి) మహల్వారి డి) సహకార

**142.** భారతదేశ జనాభా విధానంలో ప్రధానాంశాలు ఏవి?

1) జననాల రేటులో వృద్ధి

2) ప్రోత్సాహకాలు

3) పరిశోధన, సంస్థాగత వ్యూహాలు

ఎ) 2, 3 బి) 1, 2 సి) 1, 3 డి) 1

**143.** దేశంలో వృత్తులవారీ వ్యవస్థలో (1951) వాస్తవాలు ఏవి?

ఎ) ప్రాథమిక రంగం – 72.1%
బి) ద్వితీయ రంగం – 12.6%
సి) తృతీయ రంగం – 15.6%
డి) అన్నీ

**144.** జాతీయ నీటి వనరుల విధానాన్ని ఏ సంవత్సరంలో ప్రకటించారు?

ఎ) 2002 బి) 2014 సి) 2015 డి) 2016

**145.** 'బ్యాక్‌వర్డ్ రీజియన్స్ గ్రాంట్ ఫండ్'ను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?

ఎ) 2005 – 2006 బి) 2006 – 2007 సి) 2008 – 2009 డి) 2010 – 2011

**146.** దేశంలో ప్రాంతీయ ప్రణాళికల వైఫల్యానికి కారణాలు?

1) ధనిక రాష్ట్రాలు నిధులు ఇవ్వకపోవడం

2) నాసిరకం, అల్ప అవస్థాపన సౌకర్యాలు

3) నిధుల కేటాయింపులో రాజకీయాలు

4) ప్రణాళిక కేటాయింపులను వినియోగించకపోవడం

ఎ) 1, 2, 3 బి) 1, 2, 3, 4 సి) 2, 3 డి) 3, 4

**147.** ప్రాంతీయ అసమానతలను తెలిపే సూచిక ఏది?

ఎ) రాష్ట్ర ఆదాయం బి) పట్టణీకరణ

సి) విద్యుత్ తలసరి వినియోగం డి) అన్నీ

**148.** కంపెనీ చట్టం – 1956 స్థానంలో చేసిన చట్టం?

ఎ) MRTP బి) CCI సి) CSR డి) ఏదీకాదు

**149.** వీటిలో 'నీతి ఆయోగ్' విధానపరమైన సూత్రాలు?

1) సుస్థిరత 2) జనాభా డివిడెండ్ 2) సమ్మిళితం 3) ప్రజా భాగస్వామ్యం

ఎ) 1, 2 బి) 2, 3, 4 సి) 1, 2, 3, 4 డి) 3, 4

**150.** కిందివాటిలో వాస్తవాలు ఏవి?

1) బ్రిటిష్ పాలన మధ్య తరగతి వర్గాన్ని సృష్టించింది.

2) బ్రిటిషర్లు తోటల పెంపకానికి భారీ పెట్టుబడులు పెట్టారు.

3) 1884లో బ్రిటిషర్లు వ్యవసాయదారుల రుణ చట్టం చేశారు.

ఎ) 1, 2 బి) 2, 3 సి) 1, 2, 3 డి) 1, 3

## జవాబులు

1-ఎ; 2-సి; 3-ఎ; 4-బి; 5-డి; 6-బి; 7-సి; 8-డి; 9-బి; 10-సి; 11-సి; 12-ఎ; 13-బి; 14-సి; 15-బి; 16-బి; 17-ఎ; 18-బి; 19-డి; 20-డి; 21-డి; 22-సి; 23-బి; 24-ఎ; 25-బి; 26-బి; 27-ఎ; 28-డి; 29-డి; 30-బి; 31-బి; 32-సి; 33-డి; 34-ఎ; 35-డి; 36-బి; 37-బి; 38-బి; 39-సి; 40-బి; 41-డి; 42-సి; 43-సి; 44-బి; 45-డి; 46-డి; 47-ఎ; 48-బి; 49-డి; 50-డి; 51-సి; 52-డి; 53-బి; 54-ఎ; 55-సి; 56-బి; 57-బి; 58-సి; 59-ఎ; 60-డి; 61-ఎ; 62-సి; 63-సి; 64-బి; 65-ఎ; 66-డి; 67-సి; 68-ఎ; 69-బి; 70-బి; 71-సి; 72-డి; 73-ఎ; 74-సి; 75-ఎ; 76-బి; 77-డి; 78-సి; 79-ఎ; 80-బి; 81-డి; 82-సి; 83-బి; 84-బి; 85-ఎ; 86-ఎ; 87-బి; 88-సి; 89-ఎ; 90-సి; 91-డి; 92-సి 93-ఎ; 94-సి; 95-బి; 96-సి; 97-ఎ; 98-బి; 99-డి; 100-సి; 101-డి; 102-డి; 103-డి; 104-ఎ; 105-ఎ; 106-ఎ; 107-బి; 108-డి; 109-బి; 110-ఎ; 111-సి; 112-సి; 113-డి; 114-బి; 115-బి; 116-బి; 117-బి; 118-బి; 119-సి; 120-బి; 121-బి; 122-ఎ; 123-డి; 124-ఎ; 125-బి; 126-ఎ; 127-బి; 128-డి; 129-సి; 130-సి; 131-సి; 132-బి; 133-సి; 134-సి; 135-డి; 136-బి; 137-ఎ; 138-ఎ; 139-ఎ; 140-డి; 141-సి; 142-ఎ; 143-డి; 144-ఎ; 145-బి; 146-బి; 147-డి; 148-సి; 149-సి; 150-సి.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని రూపొందించింది: సీహెచ్. కృష్ణప్రసాద్, డాక్టర్ ఎం. భాస్కరరాజు, డి. రాజేందర్)**